# ఎగసిపడిన కల

జి. వీరేంద్రబాబు

ఏదో ఆలోచనలో వున్న నాకు, 'దిగండి సార్' అని నేను ఎక్కిన రిక్షావాడు నన్ను తట్టి పిలిచినట్లుగా చెప్పటంతో ఉలిక్కిపడి, మామూలు స్థితికి వచ్చి, రిక్షాలో నుండి దిగి ఎదురుగా చూశాను.

'అమూల్యా లాడ్జ్' అనే బోర్డు, గుడ్డిగా వెలుగుతున్న లైట్ల మధ్య అస్పష్టంగా కనబడుతోంది.

రిక్షావాడు తన భుజం మీద తుండుతో మొహానికి, చేతులకి పట్టిన చెమటను తుడుచుకుంటూ, "సార్! గంటన్నర నుండి నేను మీకు ఊళ్లో వున్న హోటల్స్, లాడ్జింగ్‌లు అన్నిటినీ చూపించాను. మీకు ఏదీ నచ్చట్లేదు. ఈ లాడ్జింగ్ గనుక మీకు నచ్చకపోతే, మళ్లీ వేరేది చూపించటానికి ఈ ఊళ్లో ఇంకా ఏమీలేవు. ఇదే ఆఖరుది. ఆ తరువాత మీ ఇష్టం. నా డబ్బులివ్వండి" అన్నాడు.

అతడు మాట్లాడిన తీరు చూస్తే నాకు సలహా ఇచ్చాడా, లేక మందలించాడా-అన్న అనుమానం కలిగింది.

ఇంకా తిరిగే ఓపిక నాకూ లేదు. అప్పటికే టైం పదిన్నర దాటిపోయింది. ఈ రాత్రికి ఈ లాడ్జ్‌లోనే వుందామని నిర్ణయించుకొని, పర్స్ తీసి, రిక్షావాడికి నాలుగు పదులను ఇచ్చి, లాడ్జింగ్ లోనికి అడుగుపెట్టాను.

ఎదురుగా వున్న రిసెప్షన్ కౌంటర్‌లో నా పేరు 'రవిచంద్ర' అని, వృత్తి మెడికల్ రిప్రజెంటేటివ్ అని నా వివరాలు చెప్పగానే రిసెప్షనిస్ట్ రూమ్ తాళాలు నా చేతికి అందించాడు.

అక్కడ నుంచి బయలుదేరబోతుంటే, నా చిన్న బ్యాగ్ మోయటానికి బోయ్ సిద్ధంగా ఉన్నాడు.

నా బ్యాగ్‌ను బోయ్‌తో మోయించే ఇష్టం లేక అతడి చేతిలో రెండు రూపాయలు పెట్టి కదిలాను.

"సార్! అవసరమైతే పిలవండీ" అని నేను ఎక్కుతున్న మెట్ల మలుపు తిరగగానే వినబడింది బోయ్ గొంతు.

'అలాగే' అని నా మనసులో అనుకొని, రూమ్‌లోకి వెళ్లి, స్నానం చేసి రిలాక్స్‌గా కూర్చున్నాను.

కొద్దిగా ఆకలి అనిపించి కిందకి వెళ్లి, టిఫిన్ చేద్దామని అనుకుంటున్నాను.

ఇంతలో!

టక్... టక్.. టక్... మంటూ ఎవరో నా రూమ్ డోర్ కొట్టడం వినబడింది.

వెళ్లి డోర్ తీశాను. "నమస్తే సార్" అన్నాడు ఆ అపరిచితవ్యక్తి.

'ఎవరా ఇతనూ!?' అని నేను అనుమానంగా ఆలోచిస్తూ అతడిని పైనుండి కింది వరకూ చూశాను.

చామనచాయతో చాలా సన్నగా వున్నాడు. చెరిగిపోయిన జుట్టు, గుబురు గడ్డం మీసాలు, మాసిన బట్టలు, అరిగిపోయిన రబ్బర్ చెప్పులు. ఈ అవతారంలో వున్న అతడిని చూడగానే తాగుబోతులా అనిపించాడు.

"ఎవరయ్యా నువ్వు?! ఏం కావాలి?" అని కొద్దిగా గొంతు పెంచి అడిగాను.

'హిహ్హిహ్హి' అంటూ వాడు నవ్వుని బలవంతాన తెచ్చుకుని చెప్పటం మొదలుపెట్టాడు. "సార్! నా పేరు పాపరాజు. ఇక్కడ అందరూ నన్ను 'పాపిగా' అని పిలుస్తారు. నా పేరులో పాపముందని నేను పాపాలు చెయ్యను సార్! ఒట్టు! మీలాంటి వారికి భోజనం ఏర్పాటు చేస్తుంటాను. ఈ లాడ్జింగ్‌లో దిగే చాలామందికి నేను తెల్సు సార్ కాని, నేను మీకు కొత్త, మీరు నాకు కొత్త హిహ్హిహ్హి" అన్నాడు.

వాడు మాట్లాడిన తీరు నాకు అదోలా అనిపించింది.

"చూడూ, నేను ఈ పూట భోజనం చెయ్యను. టిఫిన్ చెయ్యటానికి బయల్దేరుతున్నాను. నీ అవసరం నాకు లేదు, నువ్వెళ్లు" అని రూమ్ లాక్ చేసుకొని కిందకి బయల్దేరాను.

"సార్ సార్! భోజనం అంటే ఏంటనుకున్నారూ?" అని ఆ వ్యక్తి అదోలా నవ్వుతూ ప్రశ్నించాడు.

"భోజనం అంటే ఏముంటుంది? అన్నం కాయకూరలు లేకపోతే మాంసం కూరలు, అంతేగా?" అన్నాను వాడి వంక చిరాగ్గా చూసి.

"అర్రే... సార్! హిహ్హిహ్హి!! మీకు నా పాయింట్ అర్థం కాలేదు. భోజనం అంటే 'ఆ' భోజనం సార్, 'ఆ' భోజనం" అన్నాడు నాకేదో తెలియపరుస్తున్నట్టు.

"ఏం భోజనం?" అని సూటిగా వాడి కళ్లలోకి చూసి కోపంగా అడిగాను.

"అదే సార్! ఆ భోజనం. ఆ... అ.. అ.. ఆ భోజనం" అన్నాడు కొద్దిగా సిగ్గు పడుతూ.

అప్పుడర్థమైంది నాకు, వాడొక 'అమ్మాయిల బ్రోకర్' అని.

అసలే ఇది నాకు కాబోయే మామగారి ఊరు. పైగా అలాంటి అలవాట్లు నాకు అస్సలేవు. వీడితో లింకున్నట్లు పొరపాటున నాకు కాబోయె మామగారికి తెలిస్తే? అని నా మనసులో ఊహ మెదలగానే గుండె గుభేలుమంది.

"నో... నో...! నేను అలాంటి భోజనాలు చెయ్యను. నాకు అలాంటి అలవాట్లు లేవు. నువ్వు మర్యాదగా నువ్విక్కడ నుండి వెళ్లిపో! మళ్లీ నన్ను డిస్టర్బ్ చెయ్యకు" అని సీరియస్‌గా వాడికి వార్నింగ్ ఇచ్చి కింద టిఫిన్ సెక్షన్‌లోకి వెళ్లి చపాతీ ఆర్డర్ ఇచ్చి రిలాక్స్‌గా కూర్చున్నాను.

కాసేపటికి నేను ఆర్డర్ ఇచ్చిన చపాతీ వచ్చింది.

మెల్లగా తింటూ వుండగా... "హిహ్హిహ్హి!" అని పళ్లికిలిస్తూ, ఆ అమ్మాయిల బ్రోకర్ గాడు నా ఎదురుగా వచ్చి కూర్చున్నాడు.

వాడిని చూసి అప్రయత్నంగా లేచి నిలబడ్డాను. "కూర్చోండి సార్! కూర్చోండి. హిహ్హి! సార్ మీలాంటివాళ్లను చాలా మందిని చూశాను. ఏదో సహాయం చేద్దాం కదా అని నోరు తెరిచి అడిగితే, నేను చాలా స్ట్రిక్టు, సిన్సియర్‌ని, పిచ్చి వేషాలు వెయ్యద్దు అంటూ రెచ్చిపోతారు."

"ఆ తరువాత 'ఆ' ఆకలికి తట్టుకోలేక భోజనానికి ఏర్పాటు చెయ్యమని బ్రతిమాలుతారు."

"కాబట్టి, మీకు ఇంకా 'ఆ' భోజనానికి టైం అయినట్టులేదు."

"ఒక వేళ మీకు ఆకలేస్తే వెంటనే రండి. రిసెప్షన్ పక్కనే 'ఆ' భోజనంతో రెడీగా వుంటాను. ఏమంటారు?! హిహ్హి వస్తాను సార్!" అని ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ, నాకేదో నీతికథ చెప్పినట్టు చెప్పి వెళ్లిపోయాడు.

నాకు వాడిని ఏ విధంగా తన్నాలో అర్థం కాలేదు. నా వార్నింగ్‌ని లెక్క చేయకుండా పదిమందీ ముందు నా ఎదురుగా కూర్చుని, క్లోజ్ ఫ్రెండ్ మాట్లాడినట్టు మాట్లాడి వెళ్లటం నేను తట్టుకోలేకపోయాను. వాడి మీద నాకు వచ్చిన కోపాన్ని బలవంతాన అణచుకున్నాను.

ప్లేట్‌లో చపాతీ మిగిలి వుండగానే చెయ్యి కడిగేసి టిఫిన్ సెక్షన్‌లో నుండి నా రూమ్ వైపు బయల్దేరాను.

డ్యూటీ నిమిత్తం నేను ఏ ఊరు వెళ్లినా —ఏ లాడ్జ్‌లో దిగినా వాడిలా బలవంతాన అమ్మాయిలను అంటగట్టేవాళ్లు ఎవ్వరూ తగల్లేదు. అసలు వాడి ఉద్దేశ్యం ఏమిటో అని అనుకుంటూ రూమ్‌లోకి వెళ్లి లాక్ చేసి, ఫ్యాన్ స్విచ్ వేశాను.

రూమ్ నిండా ఆవరించిన నిశ్శబ్దాన్ని ఫ్యాను శబ్దం చెదరగొట్టడం మొదలుపెట్టింది.

నేను బెడ్ మీద రిలాక్స్‌గా నడుం వాల్చగానే... 'హిహ్హిహ్హి! సార్!' అంటూ ఆ అమ్మాయిల బ్రోకర్ గాడు వచ్చినా ఎదురుగా నిలబడినట్లు అనిపించి, అదిరిపడి, గబుక్కున లేచి కూర్చున్నాను.

వాడు ప్రవర్తించిన తీరు నన్ను అలా అదిరిపడేలా చేసింది.

వాడి సంగతి మరిచిపోవాలని, వెంటనే డ్యూటీ బ్యాగ్‌లో నుండి నాకు కాబోయే భార్య ఫోటో తీసి, కాసేపు అలా చూస్తూ ఉండిపోయాను.

ఫొటోలో ఆమెను చూస్తూ నన్ను నేనే మరిచిపోతాను.

కాసేపటికి నిద్ర బాగా వస్తుండటంతో నాకు కాబోయే భార్య ఫోటోని దిండు కింద పెట్టి, ఆమెతో రకరకాల ఊహల్లో విహరిస్తూ నిద్రలోకి జారుకున్నాను.

** ** **

చాలా సేపటి తర్వాత గాఢనిద్రలో వున్న నాకు రూమ్ డోర్ ఎవరో బలంగా కొడుతున్నట్టు వినబడుతోంది.

వెంటనే లేచి చిరాకు పడుతూ వెళ్లి డోర్ తీశాను.

అంతే! నా నిద్రమత్తు ఒక్కసారిగా ఎగిరిపోయింది.

నా గుండె జారిపోయినట్లనిపించింది.

ఎదురుగా ముగ్గురు కానిస్టేబుళ్లతో, ఎస్సై ఉన్నాడు!

"ఏంటి సార్, ఏమైంది?" అన్నాను భయంభయంగా.

"ఎక్కడా ఏమి అవలేదు. అయింది అవుతున్నది నీ రూమ్‌లోనేరా!" అన్నాడు ఎస్సై సీరియస్‌గా నా మొహంలోకి చూసి.

"మీరనేది ఏమిటో నాకు అర్థం కావట్లేదు సార్! ప్లీజ్... ప్లీజ్ సార్... ప్లీజ్ ఏం జరిగింది సార్?" అంటూ ప్రాధేయపడుతూ అడిగాను.

"అయ్యగారికి ఏమీ అర్థం కావట్లేదంట! ఆయన గారు చేస్తున్నదేమిటో కాస్త వివరంగా చెప్పండయ్యా!" అన్నాడు ఎస్సై దొంగ వినయం ప్రదర్శిస్తూ.

"అనగనగా.. ఒక అమూల్యా లాడ్జింగ్ అంట. ఆ లాడ్జింగ్ సెకండ్ ఫ్లోర్‌లో వ్యభిచారం జరుగుతున్నట్టు మాకు ఇన్ఫర్‌మేషన్ వచ్చిందంట. అందుకే మేము రైడింగ్ చేయటానికి వచ్చామంట. చాలాండయ్యా! అర్థమైందా!?" అని చాలా వ్యంగ్యంగా అన్నాడు రౌడీ గెటప్‌లో వున్న ఒక కానిస్టేబుల్.

అంతే! ఆ మాటతో నేను పడిన అదిరిపాటు అంతా ఇంతా కాదు.

అసలే ఇది నాకు కాబోయే మామగారి ఊరు. ఇలా జరిగినట్టు పొరపాటున ఆయనకి తెలిస్తే ఇంకేమన్నా వుందా? అనుకుంటూ... "నో సార్! మీకెవరో రాంగ్ ఇన్ఫర్‌మేషన్ ఇచ్చారు. కావాలంటే నా రూమ్ చెక్ చేసుకోండి" అన్నాను.

నన్ను పక్కకు తోసి వాళ్లు లోనికి వచ్చారు.

ఒక కానిస్టేబుల్ లైట్ స్విచ్ వేశాడు.

రూమ్‌లో వున్న మసక చీకటి మింగేస్తూ ఒక్కసారిగా వెలుతురు పరుచుకుంది.

ఆ కానిస్టేబుళ్లు ఎస్సై నా బెడ్‌మీదకి చూస్తూ నిలబడ్డారు.

నేను కూడా మెల్లగా వెళ్లి వారి పక్కన నిలబడి బెడ్ మీదకి చూశాను.

అగ్ని పర్వతం నా గుండెల్లో బద్దలైనట్లైంది!

ఎవరో ఒక అమ్మాయి నా బెడ్ మీద అర్ధ నగ్నంగా నిద్ర పోతోంది.

ఎస్సై, నేనూ ఒకేసారి మొహమొహాలు చూసుకున్నాం.

'చెయ్యకూడనిది చేస్తూ పైగా నీతికబుర్లు చెపుతావురా!' అన్న భావం ఆయన మొహంలో కనబడుతోంది.

లాక్ చేసున్న రూమ్‌లోకి ఈ అమ్మాయి ఎలా వచ్చింది!

పోలీసులు రైడింగుకు రావటమేమిటి!?

ఇదంతా ఆ బ్రోకర్ గాడి పనై వుంటుంది. దొంగతాళంతో నా డోర్ తీసి అమ్మాయిని లోనికి పంపించి పొద్దున్నే ఏదో ఒకరకంగా నా దగ్గర నుండి డబ్బు గుంజుదామనుకున్నాడా! అని నాలో క్షణానికో అనుమానం మొదలసాగింది.

ఆ బ్రోకర్ గాడిని నిలువునా నరికేద్దామనిపించింది.

"ఏయ్! లెగవే.. లే. లే..." అని ఎస్సై గద్దించి అరవగానే ఆ అమ్మాయి అదిరిపాటుగా లేచి వెంటనే జాకెట్ హుక్స్ పెట్టుకుని పైట సర్దుకుని బెడ్ దిగింది.

ఆ బ్రోకర్ గాడి సంగతి ఎస్సై గారికి చెబుదామని అనిపించి, "సార్! ఇదంతా..." అని చెప్పబోతున్న నా మొహానికి దగ్గరగా.. చాలు ఆపు అన్నట్లుగా ఎస్సై గారి చెయ్యి వచ్చి ఆగింది.

అప్రయత్నంగానే నా మాట ఆగిపోయింది.


"ఇద్దరూ స్టేషన్‌కి పదండి" అన్నాడు ఎస్సై.

కాశీలో పుట్టి పెరిగి ఆఖరుకి పందులు పొర్లాడే బురద గుంటలో పడి చావబోతున్నట్లు అనిపించింది.

వెంటనే నాకొక మంచి ఐడియా వచ్చింది.

ఒక ఐదు వందలు ఎస్సై గారికి లంచంగా ఇస్తే? కామ్‌గా వెళ్లిపోతారు. ఆ తరువాత ఇంత గందరగోళం సృష్టించినందుకు ఆ బ్రోకర్ గాడిని వెతికి పట్టుకుని, ఇరగదియ్యాలి అని మనసులో అనుకొని "సార్! ఒకసారి పక్కకు రండి" అన్నాను రిక్వెస్ట్‌గా.

"ఏంట్రా దేనికీ నాకు ఎంతో కొంత ఇచ్చి తప్పించుకుందామనుకుంటున్నావా! స్టేషన్ దాకా మోకాళ్లతో నడిపిస్తా! నేను లంచం తీసుకోను. ఇంకొకర్ని తీసుకోనివ్వను."



"తప్పు చేసినవాడిని—చేస్తున్నవాడిని అస్సలు వదలను. నేను చాలా .. స్ట్రిక్ట్" అని సినిమా యాక్టర్ సాయికుమార్ లెవెల్లో అన్నాడు ఎస్సై.

వెంటనే నా కళ్లల్లో నుండి వెచ్చగా కిందికి జారాయి కన్నీళ్లు.

"సార్. ఈ ఊరు నాకు కాబోయే మామగారి ఊరు సార్. నేను డ్యూటీ పని మీద ఈ రోజే వచ్చాను సార్! నాకు కాబోయె మామగారు నన్ను ఈ స్థితిలో చూస్తే ఏమనుకుంటారోనని, ఊళ్లో దిగిన దగ్గర నుండి రకరకాలుగా అనుమానాలు పడుతూ జాగ్రత్తలు తీసుకుంటున్నాసార్! ఇప్పుడు అన్యాయంగా ఇలాంటి కేసులో ఇరుక్కుని మీతో స్టేషన్‌కి వస్తే... ఇంక నాకు ఆత్మహత్యే శరణ్యం సార్.. ఆత్మహత్యే శరణ్యం! దయ చేసి


# ఆధ్యాత్మికవిజ్ఞానమాలిక


**మ**తాన్ని గురించి బోధిస్తే మనకేం లాభం? అనే ప్రశ్నకు స్వామి వివేకానంద సమాధానం ఇస్తూ, "వేదాంతమతంతో సమానమైనది మరొకటి లేదు. వివిధ మతాలు అవలంబించే వివిధజాతులు, ఆధ్యాత్మికజ్ఞానాన్ని సంపాదించటానికి సమానహక్కులు ఇచ్చే మతం, సర్వమత సామరస్యాన్ని బోధించే మతం, వేదాంతమతం తప్ప వేరొకటి లేదు. ఇలాంటి మతబోధశీలన భారతదేశానికి ఉంది. ఈ ఆధ్యాత్మికాభివృద్ధిని నాగరికత గల పశ్చిమ దేశాలు గ్రహిస్తాయి. మన నుంచి వారు ఆధ్యాత్మికజ్ఞానాన్ని సంపాదించి ముక్తిస్థానాన్ని తెలుసుకొని ఆధ్యాత్మికాభివృద్ధి పొందే శక్తిని సంపాదిస్తారు" అని అన్నారు.

స్వర్గీయ స్వామి పరమార్థానంద అభినందన పలుకుల్లో పేర్కొన్నట్టు, భారతీయ ఆధ్యాత్మికసంస్కృతి విదేశీయులకే కాక అనేకమంది భారతీయులకీ అవగతం కాని తరుణంలో, వాటిని తన దివ్య శక్తితో, మేధాసంపత్తితో విశ్లేషించి, అందరికీ వాటి విలువల్ని అందించిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానంద. మతం అంటే సర్వసంగపరిత్యాగం చేసి ముక్తి కోసం చేసే యోగసాధన మాత్రమే కాదనీ, మంచిగా ఉండటం, మంచిని చేయటం మతానికి మూలసూత్రాల నీ, ఆధ్యాత్మికవిజ్ఞానాన్ని ఆధునికజీవనవిధానంతో అన్వయింపచేసి, సేవాదృష్టితో ఆధ్యాత్మికసాధన కొనసాగించాలని స్వామి వివేకానంద ప్రబోధించారు.

ఐదు భాగాల ఈ ఉద్గ్రంథంలో అనేక ప్రశ్నలకు, సమాధానాలు లభిస్తాయి. జవాబులు దొరకవేమో అనుకొనే సందేహాలకు ఆశ్చర్యకరమైన సమాధానాలు లభిస్తాయి. శ్రీ వివేకానందస్వామికీ, శిష్యుడు శరత్‌చంద్ర చక్రవర్తికీ జరిగిన ఈ సంవాదంలో మానవపరిణామ సంబంధవిషయాల దగ్గర ప్రారంభిస్తే బ్రహ్మజ్ఞానం కలగటానికి ధ్యానవిధానం, స్త్రీవిద్య ప్రశంస, గురుగోవిందసింగ్ అద్భుతశక్తులు, అవతారాలు, మతశాఖలు, శంకరాచార్యుని అద్వైతవాదం—బుద్ధుడు, బౌద్ధమతం, ఆత్మ ప్రాబల్యం, ధ్యానం గురుభక్తి, జీవనోపాధికి మార్గాలు, నాగరికత, ఆత్మార్పణబుద్ధి పునర్జన్మ, ధర్మం లేక సత్యం,





*గురుశిష్యసంవాదము*
***మూలం: శరత్‌చంద్రచక్రవర్తి, ఇతరులు.***
***తెనుగు సేత: కడియాల సుబ్బన్నశాస్త్రి.***
***పేజీలు: 313. వెల: రు. 95.00.***
***పూజ్య శ్రీ రామకృష్ణపరమహంస సూక్తులు***
***తేటగీతి పద్యానువాదం: కడియాల సుబ్బన్నశాస్త్రి. పేజీలు: 115. వెల: రు. 60.00.***
***ఆనందపదవికి మార్గము***
***రచన: కడియాల సుబ్బన్నశాస్త్రి. పేజీలు: 430. వెల: రు. 140.00. ఈ మూడు పుస్తకాల ప్రతులకు: వి.వి. సత్యప్రసాద్, 503, సూర్య ఎన్‌క్లేవ్, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్—500004.***

పరిపూర్ణము—ముక్తి సంపాదన, సత్యం, శివం, సుందరం... ఇలా 313 పేజీలలో అనేకాంశాలకు సంబంధించి న విషయాలు ఈ గురుశిష్యసంవాదంలో మనకు లభ్యం అవుతాయి. ఇంత ఆసక్తికరమైన ఈ గ్రంథరచన, ముద్రణ కూడా ఆసక్తికరం కావటం గమనార్హం. 62 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయులు కడియాల సుబ్బన్న శాస్త్రిగారు ఈ గ్రంథరచన, మరి కొన్ని ఇతర రచనలు చేశారు. ఈ రచన రాత ప్రతుల్ని ముద్రణ కోసం రాజమండ్రిలోని రామకృష్ణ మిషన్‌కు పంపగా, 1952లో వచ్చిన గోదావరి వరదలకు అవి నీటిపాలై పోయాయట.

అయితే ఆ రచన విలువ, తమ తండ్రి కృషి తెలిసిన డాక్టర్ వివేకానంద మూర్తి వైద్యులుగా ఇంగ్లాండ్‌లో స్థిరపడినా, ఈ పుస్తకముద్రణకు నడుం బిగించి, చిత్తు ప్రతుల్ని సంపాదించి తమ కవిమిత్రులు వి.వి. సత్యప్రసాద్ గారికి గ్రంథప్రచురణ బాధ్యతలు అప్పగించటంతో, ఆ రచనలు ఇప్పటికి వెలుగు చూశాయి. ముద్రాపకులు ఎంతో శ్రద్ధతో పుస్తకాన్ని వెలువరించారు. అయితే 60 సంవత్సరాల క్రితం రాసిన ఈ రచనను, ఇప్పటి కాలానికి అ[illegible]గా శుద్ధవ్యావహారికం లోకి మార్చి ఉంటే, సగటు పాఠకులు సైతం చదువుకోవటానికి సులభంగా ఉండేది. ఏది ఏమైనప్పటికీ పుస్తక సంపాదకులు వి.వి. సత్యప్రసాద్, కడియాల కృష్ణమూర్తి గారి కృషి అభినందనీయం. పుస్తకప్రచురణ డాక్టర్ కడియాల వివేకానందమూర్తి, శ్రీమతి కడియాల లక్ష్మి.

'ఆనందపదవికి మార్గం' కడియాల సుబ్బన్న శాస్త్రి గారి మరొక రచన. ఆనంద పదవికి మార్గం. స్వామి వివేకానంద పట్ల గల అచంచలభక్తివిశ్వాసాలే ఈ రచనలకు ప్రేరణ అట. ఆరోగ్యం క్షీణిస్తున్నా కూడా లెక్క చేయకుండా, శాస్త్రి గారు ఈ రచనలు పూర్తి చేశారట. 430 పేజీల ఈ గ్రంథరచన అంతా తేటగీతి పద్యకావ్యంగా సాగుతుంది. 62 సంవత్సరాల క్రితం చేసిన ఈ రచన గురుశిష్యసంవాదరచనలాగే వరదలపాలై చిత్తు ప్రతుల వలన రచయిత కనిష్ఠకుమారుని శ్రద్ధాసక్తులతో వెలుగు చూసింది. ఈ కోవలోనే గ్రంథరూపం సంతరించుకున్నమరొక రచన తేటగీతిలో విరచితమైన 'శ్రీ రామకృష్ణ పరమహంస సూక్తులు.'

**శ్రుతకీర్తి**

నన్ను వొదిలేయండి సార్... ప్లీజ్.. వొదిలేయండి సార్.." అంటూ ఎస్సై గారి కాళ్ల మీద పడబోయాను.

"ఇట్లాంటి వేషాలు నా దగ్గర కాదురా!" అని పళ్లు బిగించి కాలితో బలంగా నా గుండె మీద తన్నాడు ఎస్సై.

**        **        **

ఉలిక్కిపడి గబుక్కున లేచి కూర్చున్నాను. అప్పటికే నా డోర్‌ని ఎంతమందో కలిసి బాదుతున్నారు. వెంటనే వెళ్లి డోర్ తీశాను. ఎదురుగా లాడ్జింగ్ సిబ్బంది.

అందరూ నా వంక ఆశ్చర్యంగా చూశారు.

అందులో ఒకతను "సారీ సార్! మా బోయ్ ఎంత సేపు డోర్ కొట్టినా తీయట్లేదు అని చెప్పాడు. ఏంటోనని కంగారుగా మేము రావల్సి వచ్చింది. పైగా టైం కూడా పది గంటలు దాటిపోయింది. నెల రోజుల క్రితం వేరే రూంలో ఒకతను సూసైడ్ చేసుకున్నాడు సార్. అందుకే మా టెన్షన్" అని అతను చాలా వినయంగా మాట్లాడాడు.

వాళ్లందరికీ సర్ది చెప్పి పంపించేశాను.

డోర్ వేసి—బెడ్ మీద కూర్చుని, రాత్రి నాకు కాబోయే భార్యతో ఊహల్లోకి వెళ్లి, నిద్ర పోయిన తర్వాత ఆ నిద్రలో 'ఎగసిపడిన కల'ని గుర్తు తెచ్చుకుని, అంతగా భయపడింది నేనేనా! అని, అప్పుడే స్వాతంత్ర్యం వచ్చినవాడి లాగా నాలో నేనే విరగబడి నవ్వుకున్నాను. ●